# పసరు మొగ్గలు

సాయం సంధ్యా సమయం. డాక్టర్ సంధ్యా రాణి లాన్‌లో వాలు కుర్చీలో విశ్రాంతిగా మేనువాల్చి అలసటగా కళ్ళు మూసుకుంది.

ప్రాక్టీసు పెట్టిన క్రొత్తలో ఎస్.డి. టెస్టు చేసి పుట్టబోయే పాప ఎవరో ముందుగా చెప్పటం ఎంతో థ్రిల్లింగ్‌గా వుండేది తనకు.

పైగా అతి తక్కువ కాలంలోనే మంచి పేరు రావటం ఎంతో గొప్పగా అన్పించేది.

కానీ రోజు రోజుకీ ఎస్.డి. టెస్టు చేయించుకుని ఆడపిల్ల అయితే అబార్షన్ చేయించుకునే వాళ్ళ సంఖ్య వందలూ వేలుగా పెరిగిపోతూండడంతో తనకు తెలీకుండానే తను చేస్తున్న పనిపై తనలో అసంతృప్తి చోటు చేసుకోసాగింది.

తమా, భర్త రఘురావ్ః ఇద్దరూ డాక్టర్లే! కానీ ప్రాణాపాయంలో వున్న ఒక పసివాడు తన ట్రీట్‌మెంట్‌తో కోలుకున్నప్పుడు పిల్లల డాక్టరుగా రఘురావ్ః కళ్ళలో కన్పించే తృప్తీ, రఘురావ్ః పట్ల ఆ తల్లిదండ్రుల కళ్ళలో కన్పించే కృతజ్ఞతా ... "పుట్టబోయే పసికందు ఆడపిల్ల" అని చెప్పగానే అబార్షన్ చేయండి డాక్టర్ అంటూ ప్రాధేయపడే వారి కళ్ళలో తానెలా చూడగలదు?

"మమ్మీ! రేపు జండాలో కట్టి ఎగరేయడానికి ఎన్ని పూలు కోసుకొచ్చామో చూడు మమ్మీ" అంటున్న పిల్లల పిలుపుతో ఉలికిపాటుగా కళ్ళు తెరిచి ఎదురుగా వున్న పూలవైపు చూసింది సంధ్యా రాణి.

పూల సజ్జలో అందంగా విరబూసిన పూలూ, విప్పారే మొగ్గలూ, విడీ విడని లేత మొగ్గలూ, వాటితో పాటు మరెన్నో పసరు మొగ్గలు.

"అయ్యో!" ఎన్ని పసరు మొగ్గలు తుంచేశారో చూడండి" అంటూ అప్పుడే అక్కడకు వచ్చిన రఘురావ్ః వైపు చూసింది సంధ్యారాణి.

ఎస్ః.డి. లైసెన్సుతో రోజూ నువ్వు త్రుంచే పసిడి మొగ్గల ముందు ఈ పసివాళ్ళు తెలియక తుంపిన ఈ పసరు మొగ్గల విలువెంత రాణీ" అంటూ ఆమె వైపు జాలిగా చూశాడు రఘురావ్ః.

ఆ కళ్ళల్లో "నువ్వు నీ పద్ధతి మార్చుకోలేవా రాణీ!" అనే ఆర్తితో కూడిన అభ్యర్థన.

"అవును! తను రోజూ తన డాక్టరు హోదాతో త్రుంచి వేస్తున్న పసిడి మొగ్గలన్నీ ఒకనాడు అందంగా విరిసి పరిమళించబోయే పూబాలలే కదా!"

ఈ క్షణం నుండీ ఈ జీవన ఉద్యానవనంలో పూవులు వికసించి పరిమళించటానికే తను సహకరిస్తుంది. కానీ యింకెన్నడూ పసరు మొగ్గలను త్రుంచదు గాక త్రుంచదు.

ఈ దృఢ విశ్వాసంతో మనసు దూది పింజలా తేలిపోగా, హాయిగా పిల్లల నవ్వులతో శృతి కలిపింది డాక్టరు సంధ్యారాణి.

-తపతి



## 1988 వినాయక చవితి

ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక యెప్పటి వలెనే ఈ ఏడాది కూడా వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన కాలమ్ః దాటని కథల పోటీలో రచయితలు, రచయిత్రులు సమధికోత్సాహంతో పాల్గొని, విజయవంతం చేశారు. *13632* కథలు వచ్చాయి.

*పోటీలో బహుమతులు పొందినవారికి జేజేలు!*

వైవిధ్యం గల రచనలను పంపిన అందరికీ అభినందనలు.

116 రూపాయిలు గెలుచుకున్న మూడు ఉత్తమ కథలు

* *1.* అగ్ని -కె. రామం, హైదరాబాద్

* *2.* మట్టి గాజులు -చిలుకూరి దేవపుత్ర, అనంతపురం

* *3.* పసరుమొగ్గలు -తపతి, భువనేశ్వర్

సాధారణ ప్రచురణకి ఎన్నికైన కథలు

* *1.* ఉత్తమ నటి -కంచుమర్తి వెంకటేశ్వర రావు (కమలాపురం)

* *2.* మొదటి రాత్రి -యర్నాగు శ్రీనివాస్ (నంద్యాల)



# అగ్ని

శంకరరావుకి యిద్దరు పిల్లలు. ఒక ఆడపిల్ల, ఒక మగపిల్లాడు. భార్య అన్నపూర్ణకి ఊరి మొత్తంలో మంచి పేరు. ఒక విధంగా దేవతని పేరుంది. ఊరంతా అన్నపూర్ణంటే పంచప్రాణాలు యిస్తారు. అటువంటి అన్నపూర్ణమ్మ హఠాత్తుగా నిన్న సాయంత్రం చనిపోయింది.

శంకరరావ్ దుఃఖానికి అంతులేదు. పిల్లలైతే సరే సరి. వారి దుఃఖానికి అంతం లేదు. కర్మకాండల విషయంలో జరగవలసినవి జరుగుతున్నాయి. మొహం మీద బొట్టు పెట్టారు. చేతులనిండా గాజులు వేశారు. పూలు జల్లారు.

శ్మశానంలో హడావుడి చాలా వుంది. కట్టెలు పెద్దగా పేర్చారు. అన్నపూర్ణ శరీరాన్ని మేళ తాళాలతో శ్మశానానికి తెచ్చారు.

శంకరం కట్టెల మీద నిలబడ్డాడు. అతన్ని ఏదో ఒక శక్తి ఆవహించింది.

గంభీరంగా అరిచాడు.

"రాను. నేను రాను. కాల ప్రవాహంలో ఎంతో మార్పు వచ్చిందనేగా మీరు చెప్తున్నారు. ఒకనాడు కన్యాశుల్కం వుంది. అది పోయింది. ఇపుడు వరకట్నం ప్రబలి పోయింది. దానివలన ఎంతమంది స్త్రీలు శవాలుగా మారిపోతున్నారో. భర్త వల్లే ఎందరో బాధలు పడడం చూశాను. భార్యా భర్తలు యిద్దరు రవి చంద్రుల వంటి వారేగా..."

ఎవరో అరిచారు.

"ఒరే-వాడికి మతి చలించింది."

"బయటికి లాగండిరా"

"వాడ్ని తన్నండి. ముందు దానికి నిప్పు అంటించండి."

భర్త పోతే భార్య సహగమనం చేయవచ్చుకాని, భార్య పోతే భర్తని సహగమనం చేయనివ్వరా!" ఆవేశంతో శంకరం అన్నాడు.

"తన్నండిరా వీడ్ని పట్టుకుని."



